1. Vanam Manam



2. National Service Scheme (NSS) Day

ఆంధ్రజ్యోతి 7
● శుక్రవారం
25 సెప్టెంబరు 2020

## ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు సర్టిఫికెట్ల అందజేత



కూచిపూడి : మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల అవగాహన, సేవా దృక్పథం విద్యార్థులు కలిగి ఉండాలన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సి.బ్రహ్మయ్య, అధ్యాపకులు డాక్టర్ అప్పారావు, బాబురావు, శ్రీకాంత్, గఫార్, ఎం.ఎన్.ప్రసాద్, నాగరాజు పాల్గొన్నారు.

సాక్షి
అమరావతి । శుక్రవారం । 25-9-2020

## ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

మొవ్వ: విద్యార్థులు విద్యార్థి దశ నుంచే సమాజం పట్ల అవగాహన, సేవా దృక్పథాన్ని అలవరుచుకోవాలని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి సూచించారు. గురువారం మొవ్వలోని వేమూరి సుందర రామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. సి.బ్రహ్మయ్య, బాబురావు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

3. National Education Day

విశాలాంధ్ర


కృష్ణాజిల్లా, గురువారం, 12 నవంబరు 2020

**ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ విద్యాదినోత్సవం**

మొవ్వ వేమూరి సుందరరామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ సారధ్యంలో జాతీయ విద్యాదినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యాపకులు శ్రీకాంత్, మాధవి, కల్పన, డాక్టర్ డి.సి.హెచ్. అప్పారావు, సునీత, సత్యనారాయణ, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

4. Covid-19 Sample tests:





## కరోనా నిర్ధారణ పరీక్షలు

మొవ్వ: మండల కేంద్రం మొవ్వ గ్రామంలోని వేమూరి సుందరరామయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల, క్షేత్రయ్య జూనియర్ కళాశాల విద్యార్థులకు మొవ్వ పీహెచ్‌సీ వైద్యాధికారి శొంటి శివ రామ కృష్ణారావు బృందం కోవిడ్-19 పరీక్షలు నిర్వహించింది. డిగ్రీ కళాశాల విద్యార్థులు 70 మందికి, జూనియర్ కళాశాల విద్యార్థులు 77 మందికి పరీక్షలు చేశారు. కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ కొడాలి భాగ్యలక్ష్మి, బీఎస్ఆర్‌పీ ప్రసాద్ పాల్గొన్నారు.

సాక్షి Wed, 18 November 2020
https://epaper.sakshi.com/c/56

5. Awareness Rally on Corona Pandemic

# శానిటైజర్ చేత్తోపట్టుకోండి - కరోనాని తరిమికొట్టండి




సూర్యప్రతినిధి - మొవ్వ

మండల కేంద్రమైన మొవ్వ వి.యస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ, పి.జి. కళాశాల యన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం మొవ్వ గ్రామంలో కరోనా మహమ్మారిపై ప్రజల్లో అవగాహన కల్గేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా శానిటైజర్ చేత్తోపట్టుకోండి-కరోనాను తరిమికొట్టండి అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ మొవ్వ గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. భాగ్యలక్ష్మి, వైస్.ప్రిన్సిపాల్ డా. జగన్మోహనరావు, అధ్యాపకులు డా.రాముడు, శేఖర్, ప్రసాద్‌బాబు, డా.అప్పారావు, ప్రసాద్, మాధవి, కల్పన, భాగ్యవేణి, సునీత, యం.యస్. ప్రసాద్, కిరణ్మయి, శ్యాంప్రసాద్, డా.లక్ష్మణరావు, సత్యన్నారాయణ, బ్రహ్మారెడ్డి, సునితేజ, నాగరాజు, యన్.యస్.యస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా.సి. బ్రహ్మయ్య, యన్.యస్.యస్. వాలంటీర్లు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



6. Awareness programme on the prevention of HIV / AIDS

# విద్యార్థులు దురలవాట్లకు లోనుకావద్దు

– వైద్యాధికారి డా.శివరామకృష్ణారావు



సూర్యప్రతినిధి – మొవ్వ

విద్యార్థులు దురలావాట్లకు లోనుకాకుండా క్రమశిక్షణతో విద్యను అభ్య సించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ, ప్రాథమికారోగ్య కేంద్రం వైద్యా ధికారి డా.శొంఠి శివరామకృష్ణారావు విద్యార్థులకు సూచించారు. మంగళ వారం మండల కేంద్రమైన మొవ్వ వి.యస్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ అండ్ పి.జి. కళాశాల యన్.యస్.యస్. ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే ను పురస్కరిం చుకుని ఎయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డా.శివరామకృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు యవ్వన దశలో దూమపానం, మద్యపానం వంటి చెడు అలావాట్లకు లోను కావద్దన్నారు. హెచ్.ఐ. వి. వైరస్ వల్ల మానువునికి వ్యాది నిరోధక శక్తి పై దాడి చేసి అనేక వ్యాదులు సంక్రమించేలా చేస్తుందన్నారు. హెచ్.ఐ.వి. సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు. అలాగే ఆరోగ్యం అనేది మన చేతుల్లోనే ఉందనీ ఆహారపు అలవాట్లు పౌష్టికాహారం తీసుకో వటం వల్న రోగ నిరోదక శక్తి పెరిగి హెచ్.ఐ.వి., కరోనా వంటి ప్రాణాం తక వ్యాధులు దరిచేరవనీ అన్నారు. హెచ్.ఐ.వి.కి నివారణే మార్గమనీ డా.శివరామకృష్ణారావు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సదస్సులో డా. సి.హెచ్. బ్రహ్మయ్య, డా.సి. హెచ్. అప్పారావు, సునితేజ , కె.నాగరాజు, జె.కె.సి. సురేష్, డా. సి. శ్రీకాంత్, పలువురు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

7. National Consumers Rights Day:

ఆంధ్రజ్యోతి 7

● గురువారం

24 డిసెంబరు 2020

## వినియోగదారుల హక్కులపై అవగాహన

**కూచిపూడి** : జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా మొవ్వ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వినియోగదారుల హక్కులకు భంగం కలిగినప్పుడు ఎవరికి ఫిర్యాదు చేయాలి, వస్తువు కొనుగోలులో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రిన్సిపాల్ కె.భాగ్యలక్ష్మి విద్యా ర్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ జగన్మోహనరావు, అధ్యాపకులు ప్రసాద్‌బాబు, డాక్టర్ సీహెచ్.అప్పారావు, భాగ్యవేణి, కల్పన పాల్గొన్నారు.

8. Swacch Bharat



9. World Cancer Prevention Day:

# తగిన జాగ్రత్తలతో క్యాన్సర్ నుంచి బయటపడొచ్చు

**ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి**

మొవ్వ, ఫిబ్రవరి 4(ప్రభ న్యూస్): మండల కేంద్రమైన మొవ్వలోని వేమూరి సుందరరామయ్య ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. సి.బ్రహ్మయ్య అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్ నుండి బయటపడవచ్చని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పాలిథిన్ కవర్లు వాడరాదని, క్యాన్సర్ ప్రభావం పురుషులు పై ప్రభావం ఎక్కువగా చూపుతుందని తెలిపారు. ధూమపానం, పొగాకు నమలటం, మద్యం త్రాగటం, కొవ్వు పదార్థాలు తినటం వలన క్యాన్సర్ రావచ్చని తెలిపారు. ప్రతి సంవత్సరం 9 లక్షల మంది రోగులు క్యాన్సర్ తో మరణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జగన్మోహనరావు, అరుణ్ కుమారి, విమల కుమారి, బ్రహ్మారెడ్డి, సత్యనారాయణ, శ్రీకాంత్, తేజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి

ఆంధ్రప్రభ Fri, 05 February 2021
https://epaper.prabhanews.com/c/58217623

10. International Mother Language Day:


ఆంధ్రజ్యోతి 7

● సోమవారం

22 ఫిబ్రవరి 2021

www.andhrajyothy.com




మచిలీపట్నంలో మాట్లాడుతున్న ఆకాశవాణి కేంద్ర సంచాలకులు శైలజారావు



మొవ్వలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కె.భాగ్యలక్ష్మి



అవనిగడ్డ గాంధీక్షేత్రంలో తెలుగుతల్లికి నేతల నివాళి

# మాతృభాషతోనే జ్ఞానసముపార్జన

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 21 : ప్రాథమిక స్థాయి నుంచే మాతృభాషలో బోధన చేయడం వల్ల మానసిక పరిణతితో పాటు జ్ఞానసముపార్జనకు దోహదపడుతుందని విజయవాడ ఆకాశవాణి కేంద్ర సంచాలకులు జి. శైలజా రావు అన్నారు. జిల్లా రచయితల సంఘం, భావ తరంగిణి ఆధ్వర్యంలో మహతి కళావేదికపై ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో శైలజా రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాతృ భాష తెలుగులో ఎన్నో అక్షర సౌందర్యాలు ఉన్నాయ


వెంటనే కావలెను

సత్తుపల్లి మదర్ థెరిసా ఇంజనీరింగ్ కాలేజిలో పనిచేయుటకు మేల్ / ఫీమేల్ రెసిడెంట్ వార్డెన్‌లు కావలెను.

(క్వాలిఫికేషన్ Any Degree)

ఆసక్తి గల వారు వెంటనే సంప్రదించగలరు.

Cell: 9949254254


## తెలుగులోనే అక్షర సౌందర్యం : శైలజారావు

[illegible]

## మాతృభాష పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

మొవ్వ, ఫిబ్రవరి 21 : [illegible]

## గాంధీక్షేత్రంలో...

అవనిగడ్డ టౌన్ : [illegible]